విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 16 ఏప్రిల్, 2020.

**విద్యుత్ ఛార్జీలపై పెనాల్టీలు, వసూళ్ళు ఆపాలి**
**పేదలకు ఛార్జీలలో రాయితీ ఇవ్వాలి**
**– సిహెచ్. బాబూరావు డిమాండ్**

విద్యుత్ బిల్లులపై పెనాల్టీలు పూర్తిగా రద్దు చేయాలని, 200 యూనిట్లలోపు వినియోగించిన పేదలకు ఛార్జీలు మూడు నెలల పాటు రద్దు చేయాలని, మిగిలిన వారికి చెల్లింపులో వెసులుబాటు కల్పించాలని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు డిమాండ్ చేశారు.

నేడు విజయవాడలో స్థానిక సిపిఐ(యం) నాయకులతో కలిసి రాజీవ్ నగర్, కండ్రిక కాలనీ, ప్రకాష్‌నగర్, అజిత్‌సింగ్ నగర్‌లలో బాబూరావు పర్యటించారు. పెనాల్టీల వసూళ్ళపై ప్రజలు, చిరు వ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు.

కరోనా లాక్‌డౌన్ 25 రోజులలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పేదలు తిండికి నోచుకోవడం లేదు. ఈ స్థితిలో ఆలస్యంగా చెల్లించారనే కారణంతో విద్యుత్ పంపిణీ సంస్థలు పెనాల్టీలు వసూలు చేయడం శోచనీయం. పెనాల్టీలతోపాటు రెండు నెలల బిల్లులను ఒకేసారి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన వెయ్యి రూపాయలు సహాయం అందరికీ అందలేదు. వెయ్యి రూపాయలు ఏమాత్రం సరిపోవడం లేదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో విద్యుత్ సంస్థలు, ప్రస్తుతం బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

తక్షణమే ముఖ్యమంత్రి పెనాల్టీలు రద్దుకు, 200 యూనిట్లలోపు వినియోగించిన పేదలందరికీ బిల్లులు పూర్తిగా రద్దుకు ఆదేశాలివ్వాలి. మిగిలిన వారికి 3 నెలల బిల్లులపే రాబోయే 9 నెలలు సర్దుబాటు చేసి వసూలు చేయాలి. పేదలకు ఇచ్చే రాయితీలను ప్రభుత్వమే భరించాలి. విద్యుత్ పంపిణీ సంస్థలకు ఆర్థిక సహాయం, సబ్సిడీ అందించాలి.

**(సిహెచ్. బాబూరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు